**Event:** Workshop on Fundamentals of IOT

**Department: EEE**

**Date: 24-02-2020**

**Speaker: Ch. Santhosh, Trainer APSSDC.**






CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034.
(Approved by AICTE, Affiliated to ANU)
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2008 Certified)

## లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన మూడు రోజుల "ఫండమెంటల్స్ ఆఫ్ ఐ.ఓ.టి వర్క్‌షాప్"

తేది: 24-02-2020

తాడికొండ మండలం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో "ఐ.ఓ.టి. ఫండమెంటల్స్" పై ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వారిచే మూడు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా విచ్చేసిన సి.హెచ్. సంతోష్ గారు మాట్లాడుతూ, ఐ.ఓ.టి ద్వారా నిత్యజీవితంలో వాడే ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, సాఫ్ట్‌వేర్లు, సెన్సర్లు, తదితర పరికరాలను ఒకదానితో ఒకటి సాంకేతికంగా అనుసంధానించవచ్చు అని తెలిపారు.

కళాశాల సి.ఈ.ఓ. డా॥ బి. రవీంద్రబాబు గారు మాట్లాడుతూ, ఐ.ఓ.టి.ని ఉపయోగించి గృహపరికరాలను మరియు స్మార్ట్ మీటర్లను నియంత్రించవచ్చునని తెలియజేశారు. మరియు రాబోయే రోజుల్లో ఇటువంటి వర్క్‌షాప్‌లు మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యమ్. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పాఠాలు నేర్చుకోవడంతో పాటు ప్రయోగాత్మకంగా విజ్ఞానాన్ని సంపాదించుటకు అవసరమైన మెళకువలు ఈ వర్క్‌షాప్ ద్వారా తెలుసుకోవాలి అని అన్నారు.

కళాశాల ఈ.ఈ.ఈ విభాగాధిపతి శ్రీ. పి. గోకుల్ కృష్ణ గారు మాట్లాడుతూ, ఇటువంటి వర్క్‌షాప్‌లను వినియోగించుకుని ఈ.ఈ.ఈ విద్యార్థులు తమ మూడవ, నాల్గవ విద్యా సంవత్సరంలో ప్రాజెక్టులను సులభంగా తయారు చేయగలరని తెలిపారు. ఈ వర్క్‌షాప్ నందు 44 మంది మూడవ సంవత్సరం ఈ.ఈ.ఈ విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

PRINCIPAL
CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-34